# పందెం గెలిచిన విధం


యమ్. నాగభూషణం

మామయ్య ప్రతి సెలవులకు బందరు రమ్మని వుత్తరాలు రాయడం నేను యేదో ఒకవంకని తప్పించుకోవడం, మాకిద్దరికి అలవాటైపోయింది. ఈసారి వుత్తరం రాగానే బయలుదేరాలని నిశ్చయించుకున్నాను. వుత్తరం రానే వచ్చింది. నేను బందరు వెళ్లాను.

మా మామయ్య మాటలు కోటలుదాటుతాయి. నేను వెళ్లే నరికి మా మామయ్య కూతురు దుర్గ అక్కడ లేదు. వాళ్ల కాలేజీ పిల్లలతోపాటు వాళ్లవూరు వెళ్లిందట! మరోపదిహేను, యిరవై రోజులదాకా వచ్చే సూచనేమీ లేదు. ఆ మాట వినగానే కొంత దిగాలుపడ్డాను. మామయ్య యేదో కొత్తవిషయం కనిపెట్టిన వాడిలా షెర్లాక్ హోమ్స్ మొహంవేసి మొదలుపెట్టాడు.

"ఇన్నాళ్టికి వచ్చావురా, ఎలాగైతేనేం. కాళ్లు కడుక్కోవడానికి కూడా అల్లుడి బెట్టుచేస్తున్నావ్! చివరకు మీ వూరు వెళ్ళేటప్పుడు వాచీ, మోటారుబైక్‌లాంటివి యిస్తాననుకున్నావేమో, యిదుగో బంగారంలాంటి యీ యినక కాస్త తీసుకొని పో. మట్టిలో కూడా రత్నాలు వుండవచ్చు మరి!... అంటావ్?" అన్నాడు.

మామయ్య మాటలంటే అత్తయ్యకు మంట. ఆయన మొదలుపెట్టటమేమిటి, యీవిడ సినిమా డైరక్టరులాగా 'కట్' అనడం, రెండూ యించుమించుగా ఒకేసారి జరుగుతయ్.



"అవుట్‌లైన్సు అన్నీ అర్థం అయినయి మామయ్యా! అసలు సంగతేమిటి?

"పదవోయ్, నీకు ఆయనతో యేమిటి? లేచి, కాళ్లు కడుక్కో..."

కాళ్లు కడుక్కున్నాను. మరో గంటలో స్నానంచేసి, భోజనంచేసి, నిద్రపోయాను. లేచి రేడియో పెట్టుకొని పేపరు చదివి, టిఫెన్ తిని కాఫీ తాగినా, యింకా నాలుగున్నర కాలేదు. ఈ వేసవికాలం యింతే! కాఫీకొట్టేటప్పుడు దగ్గరకు వచ్చి నిలబడ్డ మాస్టారిలా కదలనే కదలదు!

కాఫీ తాగి, బజారుకు పోయినాను. తరవాత పార్కుకి వెళ్లాను. కొంతసేపు పార్కులో గడిపి ఏమీ తోచక విసుగెత్తి ఇంటికి దారి తీశాను.

ఇంటికి వెళ్లేసరికి మామయ్య ఎవరినో కేకలు వేస్తున్నాడు. అరవడంచేతనయిన వాళ్లు కరవడం మొదలు పెడితే తమాషాగానే వుంటుంది!

"వెధవ! పిసినిగొట్టు వెధవ! ఎట్లాగయితేం, సంపాదించాడు..."

ఇది పుంలింగంలో వున్నది కాబట్టి అత్తయ్యని కాదని స్పష్టం అయింది. మామయ్య హుషారు కోసం తనని తానే తిట్టుకుంటున్నాడా?

అదీ కాదు; వుత్తమ పురుష కాదుగా!! మరి ఎవరిని తిడుతున్నట్లు మామయ్య?

"ఏం చూసుకొని అంతపొగరు? వాడికేవుందా? ఇటువంటివి లక్ష పనులు చేయిస్తాను, తలుచుకుంటే"

'తలుచుకుంటేగదా!' అనేది అత్తయ్య, మామయ్య "మూడ్స"లో వుంటే.

కాని అవతలవాళ్లు ఏమీ మాట్లాడకుండా ఒకరే మాట్లాడితే నాటకంలో స్వగతంలాగా రెండు పేజీలు గడుస్తుంది.

'ఎవరిమీద మామయ్యా, అంత విరుచుకు పడుతున్నావ్?'

మామయ్య నన్ను చూసి మరీ లేచాడు.

"నువ్వు చెప్పరా, నేను తలుచుకుంటే, వాడెంత? నా అంతట నేను స్వయంగా వెళ్లి అడిగితే కాదంటాడా? రేపే పనివాళ్లని పిలిపిస్తాను; ఏంచేస్తాడో యీయన?"

మూగవాడిదగ్గరకు వెళ్లి ముక్కు గోకితే వాడికి పౌరుషం రాదూ?

"అవుట్ లైన్స్ అన్నీ అర్థం అయినయ్ మామయ్యా! అసలు సంగతేమిటి?"

"ఆయనకేమీ తెలియదులే" అంటూ మొదలు పెట్టిందత్తయ్య, తనా నిశ్చయానికే నాడో వచ్చినట్లు- "మనదొడ్లో వున్న షావుకారుగారి చెట్టు లేదూ?"

ఆఁ!" అన్నాను, తరువాత విషయంకోసం.

"వాడెక్కడ కొట్టిస్తాడురా. కావలసినఖర్చులుకూడా నేనే భరిస్తానన్నాను; చాల్లా వెధవకి."

"పోనివ్వండి. వాడితో యేమిటి?" అన్నది అత్తయ్య; ఇండియాలాగా అత్తయ్యకూడా శాంతినే వాంఛిస్తోంది కాబోలు! అసలు సంగతి యిది!—

ఇంటిప్రక్కన వున్న షావుకార్ని మామయ్య 'ఐరన్ సేఫ్' అనేవాడు. ఆయనకు పిల్లలు లేరు! పిల్లలమీద ఉండవలసిన మక్కువంతా ఆయన యీ వేపచెట్టుమీద చూపించేవాడు. దానిక్రింద పడుకుంటే ఫాన్లు వేసుకున్నంత హాయిగా వుంటుందంటాడాయన.

అసలు చిక్కెక్కడ వచ్చిందంటే, అది పుట్టటమయితే షావుకారు గారింట్లోనే పుట్టింది కాని; పెంపుడు కూతురులా మామయ్య గారింటికి వచ్చింది. ఆయనకూడా ఒక పాతికభాగమే తన కుంచుకొని, మిగిలిన దాన్ని మామయ్య గారింటికి పంపి తన స్వార్థత్యాగాన్ని ప్రదర్శించాడు.

కాని యీ పెంపుడుకూతురు అత్తయ్యకు కాని, మామయ్యకు కాని సుతరామూ యిష్టంలేదు. అంతెందుకు? చివరకు ఏమీ తోచని యింట్లో ఆడుకోవడానికి గాని పోట్లాడుకోవడానికిగాని ఒక్క చెల్లెలైనా లేని దుర్గకే యీ పెంపుడు యిష్టంలేదు!

ఈ చెట్టు కావడానికి చిన్నదే! కాని, చేసేపనులు! మొదట కాకులకు, వాటి స్నేహితులకు విశ్రాంతి నిచ్చేది. తరువాత వాటికి యిల్లు కట్టుకోవడానికి స్థలాన్ని యిచ్చింది. ఇల్లు కట్టుకోవడానికి కావలసిన సరంజామా యిచ్చేది.

ఇకపోతే దీనివల్ల మామయ్య గారిదొడ్డికి లాభమేమిటంటే, ఆ పక్షుల ఆహారపదార్థాల తాలూకు శేషించిన వాటి నిచ్చేది. పొరపాటున దానికింద పడకొంటిమా, ఆప్యాయత కొద్దీ తిని పారవేసిన గింజల్తో మనకి పూజచేస్తుంది.

ఇవ్వాళకూడా అటువంటి బెడదే వచ్చింది. పెళ్ళికివచ్చిన బహుమతుల్లాగా వేపచెట్టుయిచ్చే సర్వాభరణాలను ధరించిన పెళ్లికూతురులా తయారయింది దొడ్డి. వీటిల్లో

# ★ పందెంగెలిచిన విధం ★

చాలావాటిని ఎవ్వుడగా చూసేదే అత్తయ్య. కాని యివ్వాళ కొత్త రకం ఆభరణాలు, నగం తిన్న మాంసంముక్క, అన్నం కరుడు లాంటివి కనపడ్డాయి.

ఆడవాళ్లకు కోపంవస్తే, మగవాడు చేతకాని వాడిలాచూస్తూ వూరుకోగలడా? అత్తయ్య తరఫున మాట్లాడడానికి షావుకారుగారింటికి వెళ్లాడు. కాని ఫలితం?

తన్నుచూస్తే ఆయనకి గౌరవం అనుకొని తానుకూడా గౌరవించేవాడు పూర్వం మామయ్య. కాని, వాడికింత పొగరా? అప్పటికీ అత్తయ్యకు తెలియకుండా చెట్టు కొట్టించడానికి అయ్యే ఖర్చు తానే భరిస్తానన్నాడామె! వల్లకాదన్నాడు షావుకారు.

ఏమాట కామాటే చెప్పుకోవాలి— షావుకారు వల్లకాదన్నాడు కాబట్టి మామయ్య యీ సంగతి వెల్లడిచేశాడు కాని— లేకపోతేనా?—

ఎందుకూ ఒప్పుకోలేదు షావుకారు? అనీ మామయ్యను వేధించుకు తింటున్న ప్రశ్న. ఇంతకు పూర్వం ఆయనా, తనూ, ఏ విషయంలోనూ పోట్లాడుకోలేదే!

చివరకు మాకుతోచింది ఒక్కటే కారణం. షావుకారుగారికి కావలసిన మొహంపుల్లల్ని సప్లై చేస్తున్న ఆ చెట్టు రోజుకాయనకు ఒకపైసా ఆదాచేస్తున్నది. అందువల్లనే దాన్ని వదులుకోలేక పోతున్నాడు; పిసినిగొట్టు—అనుకొన్నాం.

మామయ్యకు తనుచేసే పనుల మీద చాలా నమ్మకం. ఒకపని తాను చెయ్యలేకపోతే మరెవ్వరూ చెయ్యలేరని మామయ్యపంతం.


"ఆ పిసినిగొట్టు యింక ఎవరు వచ్చిచెప్పినా ఒప్పుకోడు."

"మామయ్యా! నీ మాట కొంతసేపు వుపసంహరించుకో! నేనుకూడా ఓడిపోతే అప్పుడు అను."

"ఏడిశావ్"

"ఆపని చెయ్యలేకపోతే అప్పుడు యేడుస్తాను. నే సాయన్ని ఒప్పిస్తే ఎంత యిస్తావ్?"

"50 రూపాయలు."




పసికందులు చిన్నిచేతులుజాపి వ్యక్తపరిచే సహాయాపేక్షను ఏతల్లీ నిరసించలేదు. ఈ ప్రపంచం ప్రతిశిశువుకు జన్మహక్కు. కనుక, దానిలో సర్వోత్తమమైనవన్నీ తన శిశువుకు లభింపజేయుటకు తల్లి పాటుపడుతుంది. తమ బిడ్డలు ఎదిగివచ్చేవారు-ప్రస్తుతం మనం పాటుపడి నిర్మిస్తున్న మహత్తర నవభారతదేశంలో సకలైశ్వర్య సంపదలతో వర్ధిల్లగలరని తల్లులందరూ ఆశిస్తారు.

మీ సౌకర్యం, మీ బిడ్డల సౌకర్యంకోసం సొమ్మును పొదుపుచేసి పెట్టుబడిపెట్టండి

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లలో

ఫలించినప్పుడు అవి మీ సొమ్మునైన అదనంగా 50 పర్సెంటు అధికాదాయం చేకూర్చగలవు. ఈ 50 పర్సెంటు ఆదాయపులాభంపై పన్నులేదు. ఇది మీ మొత్తం ఆదాయంపై ఆదాయపుపన్ను రేటు నిర్ణయింపబడునప్పుడు లెక్కలోనికి రాదు.

అతని భావికి సోపానాలు నిర్మించండి

ఇండియా ఐశ్వర్యాభివృద్ధి ప్రణాళికకు తోడ్పడండి

పేరం గార్డన్‌శాశల్, సిమ్లా-౩, వివాసాని, లేక మీ రాష్ట్రంలోని రీజనల్ నేషనల్ సేవింగ్స్ ఆఫీసరుకు వ్రాయండి.

AC 510 TS

"నిజమేనా? లేక వెళ్ళేటప్పుడు యిస్తానన్న యిసుక యింకా కొంచెం యిస్తావా?"

"నువ్వు చెయ్యాలే కాని, నేను యివ్వడం ఎంత సేపు?... కావాలంటే యిప్పుడే యిస్తాను."

వద్దంటూవున్నా మామయ్య డబ్బు తీసుకువచ్చి అత్తయ్యకిచ్చాడు.

అత్తయ్య మా పందానికి మధ్యవర్తి. "ఇక నా పని పూర్తయింది; నువ్వు పూర్తిచెయ్యాలి నీ పని" అన్నాడు మామయ్య, నే నెలాగూ ఆ పనిచెయ్యలేనన్నంత ధీమాతో.

'నేనూ రేపే పాటికల్లా పూర్తి చెయ్యనూ.'

వీడెట్లా చెస్తాడో చూస్తానని మామయ్య, చెయ్యవచ్చుననే ఆశతో అత్తయ్య, ఎట్లా చెయ్యాడమనే ఆలోచనతో నేనూ ఆ రాత్రి సరిగా నిద్రపోనేలేదు.

మరునాడుదయం స్నానం, కాఫీ ఇత్యాదుల అనంతరం షావుకారు గారి దర్శనార్థం బయలుదేరాను. ఆ ఆఖరు క్షణంలో కూడా మామయ్య 'నువ్వేం చేస్తావులే' అన్నాడు ఎగతాళిగా. అత్తయ్య మాత్రం 'ఏ పుట్టలో ఏ పాముందో ఎవరికి తెలుసు? వాడు వెడితే చేస్తానంటాడేమో' నంది ఆశగా.

నేను వెళ్ళేసరికి ఆయన చుట్ట కాలుస్తూ బూజుపట్టిన యింటి వాసాలు లెక్కపెడుతున్నాడు. ఫాక్టరీ పొగగొట్టంలా ఆయన నోరుమాత్రం దాసపని అది చేసుకుపోతున్నది.

నేను వెళ్ళి ఒక నమస్కారం పారేశాను. ఆయన నవ్వుతూ ఆహ్వానించాడు. ఈ శరీరాన్ని ఒక కుర్చీలో పారవేసి, ఎలా సంభాషణ ప్రారంభిద్దామా అని ఆలోచిస్తున్నంతలో ఆయనే మొదలుపెట్టాడు.

"ఏమండోయ్! ఎప్పుడు వచ్చారు? ఈ మధ్య రావటం లేదే!—" అన్నాడు.

నేను సమాధానం చెప్పబోతున్నంతలో ఆయనే "ప్రొద్దునవచ్చారటగా! ఏదీ, చదువుకుంటున్నారు కాబోలు, తీరిక ఏదీ?" అంటూ ఆయనే ప్రశ్నలు వేసుకొని, ఆయనే సమాధానాలు చెప్పుకొని, ఒక వికృతమైన నవ్వు నవ్వాడు. ఎదుటి మనుష్యుల అవసరం లేకుండా, అన్ని పనులూ ఒకరే చేస్తే బాగానే వుంటుందనిపించింది. ముఖ్యంగా నాబోటి వాడికి, అందులో యిటువంటి పరిస్థితుల్లో!

కొంచెం సేపు కూర్చున్న తరువాత ఆయనే మొదలుపెట్టాడు.

"నిన్న మీ మామయ్య వచ్చాడు...ఆయనకు కోపంవచ్చినట్లుంది."

నేను సమాధానం చెప్పలేదు.

"అయినా మీరు చెప్పండి; ఆ చెట్టు మా నాయన పాతాడట, నేను పుట్టినప్పుడు."

నాకర్థమయింది ఆయన ఎందుకు వప్పుకోలేదో.

"నిజమే ననుకోండి... అయినా ఆ చెట్టు చాలా యిబ్బందిగా వుందండి. దాని కొమ్మలు మీ దొడ్లో లేవు కనుక మీకు తెలియదుకాని; అది ఒక్కటే వుంటే నిశ్శేషంగా వుండును, రోజుకో చుట్టాన్ని తెస్తుంది—"

ఒకలోభి తనయిల్లు శిథిలమైపోయినా, బాగుచేయిస్తే ధనవ్యయమౌతుందని ఆ పాత యింటిలోనే ఉంటున్నాడు. ఒకనాడు పెద్దవాన కురిసింది. ఇంటిలో నిలవడానికి వీలులేక తల తడవకుండా కిటికీలో కూర్చున్నాడు. దారిని పోయే మిత్రుడొకడు అతన్ని చూసి "ఇలా ఇబ్బందిపడేకంటే ఇల్లు బాగు చేయించుకో కూడదా" అని అడిగాడు.

"ఇంతవానలో ఇప్పుడిల్లు బాగుచేయించడం ఎల్లాగోయ్"

"వాన వెలిసినతరవాతే"


"ఆతరవాత అవసరమేముంది?"

దాసరి రమేశబాబు, పచ్చలతాడిపర్రు.

ఆయనకు అర్థం అయినట్లు నవ్వాడు.

"నాకూ తెలుసుననుకోండి. అయినా అంత లాభంగా వుండే దాన్ని ఖర్చిచ్చి కొట్టిస్తే నాకు లాభం ఏమిటి చెప్పండి?"

వ్యాపారం మొదలుపెట్టాడు. డబ్బుకోసం మనుషులు నీతీ నిజా





"హరిదాసు రామయ్య"

ఫొటో: నండూరి సుబ్బారావు, (ఆరుగోలను)

## ★ పందెంగెలిచిన విధం ★

యితీకూడా వదులుతారు కాబోలు! అదయినా వేలూ, లక్షలూ కాదు; నే నిచ్చేవ పాతిక రూపాయలకో!

ఎలాగైతేనేం బేరం ఫైసలు చేసుకున్నాం. వ్యాపారదృష్ట్యా లాభంవచ్చేసరికి షావుకారు వప్పుకున్నాడు. ఇంటికి వుత్సాహంతో తిరిగివచ్చేసరికి అత్తయ్యా, మామయ్యా యిద్దరూ ఒక్కసారే అడిగారు:

"ఏమయింది?"

గెలిచానన్నట్లు నవ్వాను.

"నే నెప్పుడో అనుకొన్నాను, వాడు సాధించుకువస్తాడని." అన్న దత్తయ్య.

నేను ఓడిపోయివుంటే, ఆవిడే అనేది "పెద్దవాడు మీ మామయ్య ఓడితే అతిగతీ లేదు కాని, యిక నీకా?"—

"ఎట్లా సాధించావురా? వాడెవ్వరివలలో పడేవాడు కాదే!"

మామయ్యకు యీ పని ఎల్లా సాధించానో కావాలి... కాని ఎట్లా చెప్తాను?

సాయంకాలం మూడుగంటలకు చెట్టుకొట్టడం పూర్తయింది. దాన్ని కొడుతున్నంతసేపూ అత్తయ్య నా వంక తృప్తిగాను, మామయ్య అప్పుడప్పుడు ఈర్ష్యతోనూ చూసేవాడు.

ఎలాగైతేనేం పందెం గెల్చాను. ఆ రాత్రి షావుకారు గారింటికి వెళ్లి వారికి కృతజ్ఞత తెలిపివచ్చాను.

ఆ మర్నాడు యింటిదగ్గరనుంచి వుత్తరం వచ్చింది త్వరగా యింటికి రమ్మని, అమ్మా, నాన్నా వాళ్లు వూరికి వెళ్లవలసివచ్చిందని— నాకుకూడా వెళ్లాలనిపించింది.

దుర్గ వచ్చిం తరువాత మళ్లీరమ్మన్నారు. అట్లాగే నన్నాను. బయలుదేరుతూ దుర్గకు వుత్తరం వ్రాశాను.

'మీ నాన్న పందెంలో 50 రూపాయలు ఓడిపోయినందుకు ఆయనకు, ఆయన కుమార్తెవైన నీకూ నా హృదయపూర్వక సానుభూతి...... అమ్మా, నాన్నా ఎవ్వరూలేరు. నీవువస్తే పదిరోజులుండి వెళ్ళవచ్చు. పి. యస్:— నేను పందెం ఎలా గెల్చానో చెప్పగలవా?

—శర్మ.,

శ్రీమదాంధ్ర
మహాభారతము
ఉద్యోగపర్వము
వెల రూ 1-0-0
ఆంధ్ర గ్రంథమాల, మదరాసు.